## సమితి వెబ్‌సైట్, ఈ-మెయిల్:

సమితి చేస్తున్న రకరకాల కార్యక్రమాలను మీరు సవివరంగా మా వెబ్‌సైట్‌లో చూడవచ్చును. అనేక చిత్రాలు, మా ప్రచురణలతోపాటు, ఆడిట్ చేయ బడిన జమాఖర్చుల వివరాలను కూడా చూడవచ్చును.

**Our Web-site:**
www.unworldliness.org
**Our email:**
rksamithibapatla@gmail.com


బాలవిహార్ విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంచిన సందర్భం


2వ భవనం పై అంతస్థులో అన్నదానం


2వ భవనం క్రింది అంతస్థులో అన్నదానం


యోగాసనాలు


ఆటలాడుతున్న బాలలు


హై-జంప్


బాలవిహార్ పిల్లలతో పూజ్య స్వామి అక్షరాత్మానందజీ మహరాజ్, డా॥పి.శ్యామసుందరమూర్తి, డా॥టి.జి.కె.మూర్తి.







# శ్రీరామకృష్ణ సేవా సమితి


డబ్ల్యు.బి.3-292/1, విజయలక్ష్మీపురం
బాపట్ల - 522101
ఫోన్:9866725715




# వినతి

## పునాదులు

రామకృష్ణ మిషన్ సాధువుల స్ఫూర్తితో మన సంస్థ 1970లో ఒక రిజిస్టర్డు సొసైటీగా ప్రారంభించబడింది. అప్పటినుంచీ, "ఆత్మనో మోక్షార్థం జగద్ధితాయచ" అన్న వివేకానంద సందేశాన్ని ఆచరణలో పెట్టడానికి కృషి చేస్తోంది. మన సమితిని శ్రీ బొడ్డుపల్లి సీతా రామాంజనేయులు గారు (బి.యస్.ఆర్.ఆంజనేయులు గారు) ప్రారంభించారు. 1969లో చీరాలలో రామకృష్ణ మిషన్ వారిచే చేపట్టబడిన తుఫాను పునరావాస కార్యక్రమాల తర్వాత, వారి స్ఫూర్తితో బాపట్లలో మన సమితి ప్రారంభించబడింది. అప్పటి నుంచి గత 43 సంవత్సరాలుగా సమితి అనేక కార్యక్రమాలు చేపడుతోంది. మొదట మన సమితి ఒక అద్దె ఇంటిలో నిర్వహించబడేది. విజయలక్ష్మీపురం ట్రస్టు బోర్డు వారు 1985లో దానం చేసిన 33 సెంట్ల ఆవరణలో ప్రస్తుతం మన సమితి నిర్వహించబడుతోంది.

## సమితి వెబ్‌సైట్, ఈమెయిల్

మన సమితి యొక్క అన్ని కార్యక్రమాల వివరాలు, ఛాయాచిత్రాలు, వార్షిక నివేదికలు, ఆడిటెడ్ జమాఖర్చుల నివేదికలను మీరు మన వెబ్‌సైట్‌లో చూడవచ్చును.

## సమితి కార్యక్రమాలు - ఒక సింహావలోకనం

సమితి ఒక **ఆధ్యాత్మిక** సంస్థ. అన్ని ముఖ్యమైన పండుగలూ భక్త్యుత్సాహాలతో జరుగుతాయి. శ్రీరామకృష్ణ, శ్రీశారదా, శ్రీవివేకానందుల జయంతులు ప్రత్యేకంగా జరుపబడతాయి. ప్రతిరోజూ ప్రార్థనా సమావేశాలతోపాటు, ప్రతివారం ఉపన్యాసాలు జరుగుతాయి. రామకృష్ణ మఠ సాధువుల ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సత్సంగాలు జరుపబడతాయి. సమితి ద్వారా ఇప్పటి వరకూ **17 పుస్తకాలను** ప్రచురించాము. ఇవన్నీ బహుళప్రచారాన్ని పొందాయి. వీటిని మన సమితి వెబ్‌సైట్ ద్వారా కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

బాలల కార్యక్రమం **"బాలవిహార్"** మన సమితికి వెన్నెముక. దీనిని సవివరంగా తర్వాత చూద్దాము. సమితికి నిత్యం కాలేజీ విద్యార్థులు కూడా హాజరవుతూ ఉంటారు. వీరు వివేకానంద స్వామి సాహిత్యాన్ని చదవడంతో పాటు సమితి కార్యక్రమాలన్నింటిలోనూ సేవలందిస్తారు.

గత 28 సంవత్సరాలుగా మన సమితి **"వివేకానంద సాంస్కృతిక బహుమతులు"** పేరిట పాఠశాల, కళాశాల విద్యార్థులకు రకరకాల పోటీలు నిర్వహిస్తోంది. వీటికి బాపట్ల పరిసర ప్రాంతాలలో మంచి ప్రాచుర్యం కలిగింది. వీటిలో ఏటా సుమారు 3000 మంది విద్యార్థులు పాల్గొని 600 వరకూ సర్టిఫికెట్లు, జ్ఞాపికలు, పుస్తకాలతో కూడిన బహుమతులను గెల్చుకుంటున్నారు.

కర్ణాటక సంగీత విద్యార్థులను ప్రోత్సహించడానికి ప్రతినెలా **"సంగీత ఝరి"** కార్యక్రమాన్ని జరుపుతున్నాము. సంగీతం నేర్చుకుంటున్న బాల, యువకళాకారులు ఇందులో పాల్గొంటారు.

రామకృష్ణ మిషన్ వారి సహాయంతో 1977 తుఫానులో దెబ్బతిన్న **'శారదాపురి'** గ్రామాన్ని మన సమితి పునర్నిర్మించింది. శారదాపురిలోని పోలేరమ్మ దేవాలయాన్ని సమితి నిర్వహిస్తోంది. బాపట్లలో ప్రకృతి వైపరీత్యాల సంభవించినప్పుడు సమితి సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. దానికి తోడు రామకృష్ణ మిషన్ నిర్వహించే రకరకాల కార్యక్రమాలలో సమితి కార్యకర్తలు స్వచ్ఛందంగా పాలుపంచుకుంటున్నారు.

## సమితి రోజువారీ నిర్వహణ:

ప్రారంభం నుంచి స్వచ్ఛందసేవకే సమితి పెద్దపీట వేసింది. సమితిలో జీతం తీసుకునే పనివారెవ్వరూ లేరు. రోజువారీ పనులతోపాటు వంటపని, కరంటు పని, రకరకాల మరమ్మత్తులు సమితి యువకార్యకర్తలే నిర్వహిస్తారు. నిజానికి, సమితి యొక్క 33 సెంట్ల స్థలం చుట్టూ యువకార్యకర్తలు చేసిన సిమెంటు ఇటుకలతోనే గోడ నిర్మించబడింది.

## బాలల కార్యక్రమం - "బాలవిహార్":

ప్రతిరోజూ 50మంది పిల్లలు సమితికి హాజరై, సాయంత్రం 4.30 నుంచి 8.00 వరకూ జరిగే బాలవిహార్ కార్యక్రమంలో పాల్గొంటారు. ఆర్థికంగా వెనుకబడిన వీరందరూ స్థానిక మునిసిపల్, ప్రభుత్వ పాఠశాలలలో విద్యాభ్యాసం చేస్తున్నారు. వీరిలో అధికశాతం బాలికలు. అంతేకాక వారికి కుటుంబంలో తల్లి మాత్రమే ఉంటుంది. వారికి కావలసిన అన్ని అవసరాలనూ సమితి తీరుస్తుంది. ఆటలు, పద్య, శ్లోకపఠనం, యోగాసనాలు, పాటలు, పిల్లల చదువులో కార్యకర్తల సహకారం, బాలల సినిమాలు, కార్టూన్లు చూడడం మొదలైనవి సమితిలో వీరి దైనందిన కార్యక్రమం. ప్రతిరోజూ సా॥6.30కు వండిన 5-6 కేజీల పోషకాహారం పెట్టబడుతుంది. దీనికోసం ఒక వంటగదిని ఏర్పాటు చేశాము. ఈ పిల్లలకు స్కూలు యూనిఫారాలు, యోగాసనాలకు డ్రస్సులు, స్నానసామగ్రి, చెప్పులు, నోటు పుస్తకాలు, ఇతర అవసరాలు సమకూర్చబడుతున్నాయి. వీరిలో బాగా చదువుతున్న విద్యార్థులకు పై చదువులకోసం స్కాలర్‌షిప్పులు ఇవ్వబడుతున్నాయి. ఇంకా హైజంప్, లాంగ్ జంప్, 100మీ పరుగు మొదలైనవి కూడా పిల్లలు సాధన చేస్తున్నారు.

ఎంపిక చేయబడ్డ కొందరు పిల్లలు కుట్టుపని నేర్చుకుంటున్నారు. పిల్లలు వారి కాళ్ళ మీద వారు నిలబడేటట్టు చేయడమే సమితి ధ్యేయం. కోళ్ళ పెంపకం, తేనెటీగల పెంపకం మొదలైన వ్యాపకాలను కొందరు యువకులు సమితి ప్రోత్సాహంతో నేర్చుకుంటున్నారు.

ఈ బాలలలో కొందరు 10-15 సంవత్సరాలకు పైబడి సమితితో అనుబంధాన్ని కలిగి వున్నారు. వారు రకరకాల వృత్తులలో స్థిరపడినా సమితికి అండగా నిలబడుతున్నారు. కొందరు శిల్పం, పెయింటింగు, వడ్రంగం, గృహనిర్మాణ పనులలో స్థిరపడ్డారు. **"చదువుతో పాటు సంపాదన"** కార్యక్రమంలో భాగంగా దోమతెరల తయారీ, పచ్చళ్ళ తయారీ, రామకృష్ణ మఠం పుస్తకాల విక్రయం, కరంటు వైరింగు మొదలైన పనులను చేస్తున్నారు.

## ప్రస్తుత వసతులు - భవిష్యత్తు అవసరాలు:

ప్రస్తుతం సమితి 33సెంట్ల స్థలంలో ఉంది. ఇందులో ఉన్న రెండు భవనాలలో కార్యక్రమాలు జరుగుతున్నాయి. 1వ భవనంలో పై అంతస్థును ధ్యాన/ప్రార్థనామందిరంగా ఉపయోగిస్తున్నారు. నేల అంతస్థులో బాలవిహార్ తరగతులకు, ప్రచురణలను పాకింగ్ చేయడానికి ఉపయోగిస్తున్నారు. ఇదే అంతస్థులోని నాలుగు చిన్న గదులను వంటగది, కొట్టుగది, అతిథిగృహం, ఆఫీసులుగా ఉపయోగిస్తున్నాము.

2వ భవనంలో నేల అంతస్థులో ఒక హాలు (20'×54') రెండు చిన్న గదులు ఉన్నాయి. హాలులో యోగా తరగతులు, సాయంత్రం బోధనాతరగతులు, సంగీత ఝరి, సాంస్కృతిక పోటీల సమావేశాలకు ఉపయోగిస్తున్నాము. గదులలో లైబ్రరీ, హోమియో ఆస్పత్రి ఉన్నాయి. ఈ భవనం పై అంతస్థులో ఆస్బెస్టాస్ రేకులు కప్పిన హాలును పోటీలకు, చదువుకోవడానికి, యువసభ్యులకు పనిచేసుకోవడానికి ఉపయోగిస్తున్నాయి.

## అభ్యర్థన:

బాలవిహార్ క్రమంగా పెరుగుతోంది. దానికి మరింత స్థలాన్ని ఏర్పాటు చెయ్యాలి. వంటగదిని మరింత విశాలంగా ఏర్పాటు చెయ్యాలి. ఇతర క్రీడలను జోడించే ఆలోచన ఉన్నది.

ప్లానులలో చూపిన విధంగా 2వ భవనాన్ని విస్తరించడానికి సంకల్పించాము. ఒక హాలు (32'×48') తోపాటు మూడు గదులు (15'×12'), స్నానపు గదులు నిర్మించాలి. అతిథి గృహం, తరగతి గదులు ప్రస్తుతం ఉన్న 2వ భవనం మీద కట్టాలని, పాతగదులను మరింత ఉపయోగపడేలా మార్చడానికి ప్రణాళిక వేశాము. 1వ భవనంలోని ఆఫీసు, వంట గదులను తగిన విధంగా మారుస్తాము. (ప్రస్తుతం ఉన్న భవనాలు, చేయబోతున్న మార్పులు చేర్పులు ప్లానులలో ఇవ్వబడ్డాయి.) దీనికయ్యే ఖర్చును 30 లక్షలుగా అంచనా వేశాము. వడ్రంగం, కరంటు పని, నీటిగొట్టాల ఏర్పాటు, రంగులు మొదలైనవి యువ కార్యకర్తలు స్వచ్ఛందంగా చేస్తారు కనుక ఖర్చు కొంత తగ్గుతుందని అంచనా వేస్తున్నాము.

**ఈ పవిత్రకార్యానికి మీనుంచి ఉదారంగా విరాళాలను అభ్యర్థిస్తున్నాము.**

## ఇతర అవసరాలు:

1. బాలవిహార్‌కు అయ్యే రోజువారీ ఖర్చు సుమారు రూ.1000/- ఒక రోజుకు/నెలకు/సంవత్సరానికి అయ్యే ఖర్చును మీరు విరాళంగా ఇవ్వవచ్చును. 2. బాలల కోసం, యువత కోసం తక్కువ ధరలలో మరిన్ని ప్రచురణలు చెయ్యాలని యోచిస్తున్నాము. దీనికి విరాళాలు కావాలి. ఇందుకోసం విరాళాలిచ్చే దాతల పేర్లను తగిన విధంగా ఆయా గ్రంథాలలో ప్రచురించగలము. 3. కొత్త భవనంలో పబ్లిక్ అడ్రస్ సిస్టం కోసం రూ.50,000/- 4. సోలార్ సిస్టం రూ.2,00,000/-

మా బాంకు ఖాతా వివరాలు:

Andhra Bank, Ag. College Branch, Bapatla, PIN 522101
IFSC code:ANDB0001185
A/c No. for remittance in **Indian Rupees** 118510011001927
A/c No. for remittance in **Foreign Currencies** 118510011001898

భగవానుని చరణ సేవలో,
అమిరపు నటరాజన్
కార్యదర్శి


పూజ్య స్వామి ఆత్మశ్రద్ధానందజీ మహారాజ్‌తో భక్తులు


ధ్యానమందిరంలో భక్తులు


మా ప్రచురణలు


సదస్సులో ప్రసంగిస్తున్న స్వామి ఆత్మశ్రద్ధానందజీ మహారాజ్


సదస్సులో ప్రసంగిస్తున్న ప్రవ్రాజిక భవానీప్రాణ మాతాజీ


సమితి యువసభ్యులు చెక్కిన శిల్పాలు


శారదాపురిలోని పోలేరమ్మ దేవాలయం